నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
హైదరాబాద్
బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16



సనత్‌నగర్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



# ఒకే ఒక్కడు

గ్రేటర్ ఎన్నికల ప్రచారంలో అన్నీ తానై నడిపించిన కేటీఆర్

గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం

16

- ప్రధాని, ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు, రాహుల్‌గాంధీ.. అంతా ఒకవైపు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక్కరే మరోవైపు
- రోడ్ షోలతో 17 నియోజకవర్గాలను చుట్టేసిన యువనేత
- అడుగడుగునా జనప్రభంజనం..

ఎన్నికల సంగ్రామంలో భాగంగా బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు గ్రేటర్‌లో చేపట్టిన రోడ్ షోలన్నీ సూపర్‌హిట్ అయ్యాయి. 10 రోజుల పాటు 17 నియోజకవర్గాలను చుట్టేసి దాదాపు 40కిపైగా కార్నర్ మీటింగ్‌లో మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. రోజుకు రెండు, మూడు నియోజకవర్గాల చొప్పున రోడ్ షోలు నిర్వహించి పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రతి రోడ్‌షోలో అడుగడుగునా ప్రజాభిమానం వెల్లువెత్తింది. మహానగర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సభలకు హాజరైన ప్రజలకు పూసగుచ్చినట్టు వివరిస్తూ మంత్రి కేటీఆర్ చేసిన తనదైన మార్కు ప్రచారానికి గులాబీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

- సిటీబ్యూరో, నవంబరు 28 (నమస్తే తెలంగాణ)

లోపలి పేజీల్లో..



సికింద్రాబాద్‌లో నిర్వహించిన బైక్ ర్యాలీలో అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

## ఆఖరి రోజూ.. అదే జోరు

- నగరంలో బీఆర్‌ఎస్ అభ్యర్థుల ప్రచార హోరు

గ్రేటర్‌లో ఎన్నికల ప్రచారాన్ని బీఆర్‌ఎస్ దిగ్విజయంగా ముగించింది. ఆరంభం నుంచి ముగింపు వరకు ప్రచార పర్వంతో తమకు తామే సాటి అన్న రీతిలో బీఆర్‌ఎస్ హోరెత్తించింది. రెండున్నర నెలలుగా అలుపెరగని రీతిలో అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోయారు. మంగళవారం గ్రేటర్ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ అభ్యర్థులు కాలనీలు, బస్తీలలో భారీ స్థాయిలో ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా జై బీఆర్‌ఎస్, జై కేసీఆర్, జై కేటీఆర్ నినాదాలు హోరెత్తాయి.

– సిటీబ్యూరో, నవంబరు 28 (నమస్తే తెలంగాణ)

## నగరం గప్‌చుప్

**ముగిసిన ఎన్నికల ప్రచారం.. రేపే పోలింగ్**

సిటీబ్యూరో, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ముగిసింది. నగరమంతా గప్‌చుప్ నెలకొన్నది. నెలన్నరపైగా పోటాపోటీగా కొనసాగిన అభ్యర్థుల ప్రచారాలతో నగరమంతా సందడి వాతావరణం కనిపించింది. ఇంటింటి ప్రచారం, కాలనీ మీటింగ్‌లు, సభలు, బహిరంగ సభలు, రోడ్డు షోలతో అభ్యర్థులు బిజీబిజీగా గడిపారు. ఎన్నికల ప్రచారానికి తెరపడటంతో ఇక పోలింగ్ మీద దృష్టి పెట్టారు. రేపే పోలింగ్ (ఈనెల 30న) కావడంతో ఓటర్లు ఏ పార్టీకి ఓటెయ్యాలో నగరంలో చర్చల సందడి షురూ అయింది. ఓటర్లంతా తమ పోలింగ్ స్లిప్‌లను సేకరించుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు నగరంలో నివసిస్తున్న చాలా మందికి తమ సొంతూళ్లలో ఓట్లు ఉన్నాయి. వారంతా ఊరెళ్లి ఓటేయ్యడానికి వెళుతున్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ప్రయాణికులతో సందడి తలపిస్తున్నాయి.

## స్కూళ్లు, కాలేజీలకు నేడు, రేపు సెలవు

సిటీబ్యూరో, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : నగరంలో ఈ నెల 30న జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో విద్యాసంస్థలకు ఈ నెల 29, 30 తేదీలలో సెలవు ప్రకటిస్తూ మంగళవారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్ణయం తీసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాధికారి అన్ని విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవులు ప్రకటించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే, డిసెంబర్ 1వ తేదీన యథావిధిగా స్కూళ్లు, కాలేజీలు ప్రారంభమవుతాయని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

**పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్**

నగర సీపీ సందీప్ శాండిల్య

2





ఉప్పల్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి